తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 75 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ ఆదివారం 20 -10-2024 వెల: 5/రూ -





2లో

# మూసీ శుద్ధికి బీఆర్ఎస్ బీజం

**రూ.3866 కోట్లతో నిర్మిస్తున్న ఎస్టీపీలతోనే ప్రక్షాళన**

**పేదల ఇండ్లను రక్షించేందుకు అడ్వకేట్లను నియమించాం**

**రేవంత్ పాలనలో పేదలు రోడ్డుపాలు**

**లక్షన్నర కోట్లు దోచుకునేందుకే మూసీ ప్రక్షాళన**

**నాగోల్ ఎస్టీపీని పరిశీలించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

మన్సూరాబాద్, అక్టోబర్ 19: మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్లను దోచుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డి పథకం వేసుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజలు తమ ఇండ్లు పోతాయని ఆందోళన చెందవద్దని, వారి ఇండ్లను రక్షించేందుకు అడ్వకేట్లను నియమించామని.. ఇప్పటికే 500 మంది ఇండ్లకు కోర్టు నుంచి స్టే తీసుకొచ్చినట్లు చెప్పారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూసీ పరీవాహక ప్రాంత ప్రజల తమ ఇండ్లకు సంబంధించిన దస్తావేజులను

# ఇక మీ ఫామ్‌హౌస్‌ల వద్దకు వస్తా!

**ఫామ్‌హౌస్‌లను కాపాడుకునేందుకే మూసీ ప్రస్తావన తెస్తున్నారు**

**కేటీఆర్, హరీశ్‌ల సంగతి తెలుస్తా: సీఎం రేవంత్‌రెడ్డి**

**చెరువులు, కుంటలను కబ్జా చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు**

**చార్మినార్ వద్ద సద్భావన కార్యక్రమంలో ప్రసంగం**



చార్మినార్ (హైదరాబాద్): ఫామ్‌హౌస్‌లను కాపాడుకోవడం కోసమే మూసీ ప్రస్తావన తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. చెరువులు, కుంటలు, నాలాలను కబ్జా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని స్పష్టంచేశారు. మూసీ నదిలో దుర్భర జీవనం గడుపుతున్న నిరుపేదలను కాపాడుతూ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పనులను చేపట్టామన్నారు. రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కమిటీ అధ్యక్షుడు, బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో శనివారం చార్మినార్ వద్ద నిర్వహించిన సద్భావన దినోత్సవ కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారు, జీవో 111ను ఉల్లంఘించిన వారు మాత్రమే హైడ్రాను చూసి భయపడుతున్నారన్నారు. అనుమతులున్న వారిని హైడ్రా ఏమీ చేయదన్నారు. మూసీ వద్దకు రావాలని సవాల్ విసిరిన వారి కోసమే తాను మూసీ (చార్మినార్) వద్దకే వచ్చానని.. ఇక మీ ఫామ్‌హౌస్‌ల వద్దకు వస్తానని బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. కబ్జాదారులను అరికట్టడానికి హైడ్రా అంకుశం తరహాలో పని చేస్తుందన్నారు.

2లో



# అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం

**రాజధాని కలను సాకారం చేస్తున్నాం**

**అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం**

**సిఆర్‌డిఎ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

అమరావతి: అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో

# ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా విజయా కిశోర్



# రాష్ట్రంలో కుప్పకూలిన ప్రజారోగ్య వ్యవస్థ

**మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజం**

**విజయనగరం జిల్లాలో ప్రబలిన అతిసార ఘటనలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ**

**బాధితులకు పాఠశాల బెంచీల మీద చికిత్స అందించడం దారుణం**

**లిక్కర్, ఇసుక స్కాముల్లో నిండా**

**మునిగిపోయిన ప్రభుత్వ పెద్దలు...**

**ప్రజల కష్టాలను గాలికొదిలేశారు**

**డయేరియా బాధిత గ్రామాల్లో మంచి వైద్యం, తాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి**



# ప్రజా న్యాయస్థానం సుప్రీంకోర్టు

**ప్రజల కోర్టుగా దాని పాత్రను ఎప్పటికీ పరిరక్షించాలి**

**పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు పోషించే పాత్రను సుప్రీంకోర్టు పోషించకూడదు**

**సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ స్పష్టీకరణ**

2లో



# అట్టుడికిన నగరం



# రైతు భరోసా లేనట్టేనా ....



**సంగారెడ్డి లోకల్ టైమ్స్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో గొప్ప గొప్ప పథకాలు తెస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక కొత్త గొప్ప పథకాలేమో గానీ ఉన్న పథకాలను ఎలా ఊడగట్టాలో ఆలోచిస్తున్నారు ఝ-: సంగారెడ్డి శాసన సభ్యులు ,%దీ=వా% పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్

సంగారెడ్డి ,అక్టోబర్ 19 (డైలీ రిపోర్ట్):వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే... వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆగ్రహం...వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని చింత ప్రభాకర్ డిమాండ్...

వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది...రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు...మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు...సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు...ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు.... అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు.... రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు... కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?...పేదల కడపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?....పచ్చి అబద్ధాలు, మోసాలతో రైతులను దగా చేశావ్...నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్...రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం...రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు....

# ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా విజయా కిశోర్

న్యూఢిల్లీ: జాతీయ మహిళా కమిషన్(ఎన్‌సీడబ్ల్యూ) నూతన చైర్‌పర్సన్‌గా విజయ కిశోర్ రహాట్కర్ నియమితులయ్యారు. అదేవిధంగా, కమిషన్ సభ్యురాలిగా డాక్టర్ అర్చనా మజుందార్ నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం శనివారం ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రహాట్కర్ మూడేళ్ల పాటు, లేదా 65 ఏళ్లు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారని తెలిపింది. మజుందార్ మూడేళ్ల పాటు కొనసాగుతారని వివరించింది. తక్షణం ఈ నియామకాలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన రహాట్కర్ 1995లో బీజేపీలో చేరారు. 2007%-%2010 మధ్య ఛత్రపతి సంభాజీనగర్ (ఔరంగాబాద్) మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. నేషనల్ మేయర్స్ కౌన్సిల్‌కు ఉపాధ్యక్షురాలిగా వ్యవహరించారు. బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యదర్శిగా 2010%-%2014 మధ్య పనిచేశారు. 2016%-%21 సంవత్సరాల్లో మహారాష్ట్ర మహిళా కమిషన్‌కు చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలు వేంటనే ప్రారంభించాలి ..!

## రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగొద్దు ..

## గన్ని సంచుల కొరత లేకుండా చూడాలి ..

## మిల్లర్స్ అలాట్ మెంట్ ఇవ్వాలి ..

## వడ్ల కొనుగోలు కేంద్రాల పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే హరీష్ రావు ..



సిద్దిపేట , (డైలీ రిపోర్ట్) , అక్టోబర్ 19 : సిద్దిపేట నియోజకవర్గం లో వడ్ల కొనుగోలు కేంద్రాలు వేంటనే ప్రారంభించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు సూచించారు. కో ఆపరేట్ చైర్మన్ లతో జిల్లా, సివిల్ సప్లై, డి ఎస్ వో, జిల్లా మార్కెటింగ్, జిల్లా కో ఆపరేట్ అధికారులతో, నియోజకవర్గం లో మండలాల ఏపీఎం లతో వడ్ల కొనుగోలు కేంద్రాల పై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా కేంద్రాల పై ఆరా తీశారు. ఐకేపీ కొనుగోలు చిన్నకోడూరు మండలం లో ఒకటే కేంద్రం రామంచ లో ప్రారంభం అయింది. నంగునూర్ మండలం లో ఒకటే కేంద్రం లో ప్రారంభం అయిందని, సిద్దిపేట రూరల్ 3 కేంద్రల్లో ప్రారంభం అయిందని లో అర్బన్ లో మందపల్లిలో ఒకటే ప్రారంభమైందని , నారాయణ రావు పేట లో ఒకటే కేంద్రం ప్రారంభమైందని వివరించారు. వేంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఏ పి ఎం లను ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా చూడాలన్నారు, ఎక్కడ కుడా రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని చెప్పారు... ఇప్పటికే కేంద్రాల వద్ద వడ్లు వచ్చి ఉన్నాయని చెప్పారు. అదేవిదంగా మిల్లర్స్ అలాట్ మెంట్ చేయాలని సూచించారు.. విద్యుత్ సమస్యలు తలెత్త కుండా చూడాలని విద్యుత్ అధికారులతో ఫోన్ లో సూచించారు.

# మూసీ శుద్ధికి బీఆర్ఎస్ బీజం

స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి అందజేస్తే త్వరలో వారికి ఇండ్ల సంరక్షణ కోసం కోర్టు నుంచి స్టే తీసుకువస్తామని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్, మల్లికార్జునహిల్స్‌లో రూ. 400 కోట్లతో నూతనంగా నిర్మించిన 320 ఎంఎల్‌డీ ఎస్‌టీపీ ప్లాంటును శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. రెండు రోజుల్లో ప్రారంభం కానున్న ఎస్‌టీపీ వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కేటీఆర్ తెలిపారు. శుద్ధి కాకముందు.. శుద్ధి అయిన తరువాత ఉన్న నీటిని ప్రజలకు చూపించి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ముందు చూపుతో ఏర్పాటు చేసిన ఎస్‌టీపీ వల్ల జరిగే మేలును ప్రజలకు వివరించారు.మంచిరేవుల నుంచి నాగోల్ దిగువ వరకు రూ. 3866 కోట్లతో నిర్మిస్తున్న ఎస్‌టీపీలతో మూసీ ప్రక్షాళన జరుగుతుందని.. ఇప్పుడు కొత్తగా రేవంత్‌రెడ్డి వచ్చి చేసేది ఏమీ లేదని కేటీఆర్ అన్నారు.మూసీని శుద్ధి చేసే ప్రక్రియ బీఆర్ఎస్ సర్కారు హయాంలో మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే ప్రారంభమైందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో మూసీ సుందరీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. అందులో భాగంగానే పలు ప్రాంతాల్లో ఎస్‌టీపీలను నిర్మించామన్నారు. ఎస్‌టీపీల్లో శుద్ధి అయిన నీరు దిగువకు పోవడం వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు.మూసీ ప్రక్షాళన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కుటుంబాలను రోడ్ల పాలు చేస్తున్నారన్నారు. బఫర్‌జోన్ పేరుతో ఇండ్లను కూలిస్తే మూసీ పరీవాహక ప్రాంతంలో సుమారు 13 నుంచి 14 వేల కుటుంబాల్లోని సుమారు లక్ష మంది నిరాశ్రయులుగా మారే అవకాశం ఉందన్నారు. మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకం కాదని, పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజలకు నష్ట పరిహారం ఎంత చెల్లిస్తారో ముందు తెలియజేయాలన్నారు.బ్యాంకుల్లో రుణాలు తీసుకుని కట్టుకున్న ఇండ్లను ఖాళీ చేసి వెళ్లమంటే ప్రజలు ఎక్కడికి వెళ్లాలి.. ఎలా బతకాలని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీ మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, కేపీ వివేకానంద్‌గౌడ్, కాలేరు వెంకటేశ్, బండారి లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణారావు, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇక మీ ఫామ్‌హౌస్‌ల వద్దకు వస్తా!

గాంధీ కుటుంబం ఉంటేనే అన్ని వర్గాల పేదలకు అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు భావించినందునే ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చారన్నారు. కొంతమంది సన్నాసులు కుటుంబ పాలన అంటున్నారని.. మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడంలో ముందుండడమే కాకుండా అన్నివర్గాల ప్రజలకు మేలు చేశారని చెప్పారు. కేసీఆర్ కుబుంబపాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని.. వారి కుటుంబం దోపిడీ మాత్రమే చేసిందని ఎద్దేవాచేశారు. తాము పేదలను ఆదుకుంటుంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎవరైనా అడ్డం వస్తే తొలగించడానికి ఒక బుల్డోజర్ సిద్ధంగా ఉంచానన్నారు. 'దొంగ నాటకాలాడుతున్న బావామరు దుల డ్రామాలన్నీ చూస్తున్నా.. చెప్పులు మోసేటో ళ్లు మాట్లాడుతున్నారు.. మీ సంగతి నాకు తెలియదా.. మీలాగ దొంగతనాలు చేయలేదు.. చేతులు కట్టుకుని నా ముందు నిలబడిన రోజులు మర్చిపోయారా' అంటూ వ్యాఖ్యానించారు. పేదల పట్ల ప్రేమ ఉంటే... కేటీఆర్, హరీశ్‌రావుల ఫామ్‌హౌస్‌లను వారే స్వయంగా కూలగొట్టుకుని పేదల వద్దకు రావాలని.. మీవి అక్రమ కట్టడాలు కావా? అని పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్, హైడ్రాను అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నార న్నారు. అనంతరం రేవంత్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ కలిసి మాజీ మంత్రి జె.గీతారెడ్డికి సద్భావనా అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ సలహాదా రులు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టుడికిన నగరం



పదేండ్లుగా ప్రశాంతంగా ఉన్న భాగ్యనగరం.. ప్రజా పాలనలో నిరసనలు.. ఆందోళనలతో అట్టుడుకుతున్నది. నగరంలో పరిస్థితులు చూస్తుంటే.. శాంతి భద్రతలు గాడితప్పుతున్నాయా అనే అనుమానం కలుగుతున్నది. ముఖ్యంగా గ్రూప్-1 పరీక్షలపై కాంగ్రెస్ సర్కారు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో నిరుద్యోగులు గత కొన్ని రోజులుగా రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా.. సర్కారు పట్టించుకోవడం లేదు. అరెస్టులు, నిర్బంధాలతో కట్టడి చేసేందుకు యత్నిస్తున్నది. జీవో నం. 29ను రద్దు చేయాలని, ఈనెల 21 నుంచి జరగనున్న గ్రూప్-1 మెయిన్ పరీక్షలను రీషెడ్యూల్ చేయాలంటూ.. శనివారం సైతం నిరుద్యోగులు నిరసన గళాన్ని వినిపించారు. 'చలో సచివాలయం'కు ర్యాలీగా వెళ్లగా, పోలీసులు అభ్యర్థులపై జులుం ప్రదర్శించారు.గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసుల దమనకాండ కొనసాగుతూనే ఉన్నది. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న వారిపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి హిమాయత్‌నగర్, అశోక్‌నగర్ ప్రాంతాలు గ్రూప్-1 అభ్యర్థులు చేపడుతున్న నిరసనలతో హోరెత్తిపోతున్నాయి. శనివారం అభ్యర్థులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు, 'చలో సచివాలయం'.. కుమ్మరిగూడ దేవాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ హిందూ ధార్మిక సంఘాలు ఇచ్చిన 'సికింద్రాబాద్ బంద్' ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతతకు దారితీశాయి.కాగా, గడిచిన రెండు మూడు రోజుల నుంచి అశోక్‌నగర్‌లో ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. నిరుద్యోగులపై పోలీసుల లాఠీచార్జి, నిరసనకారుల ప్రతిఘటనతో ఆ ప్రాంతం దద్దరిల్లుతున్నది. స్థానికంగా పోటీ పరీక్షలకు సంబంధించిన కోచింగ్ సెంటర్లు అధికంగా ఉండటంతో గ్రూప్-1 తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులంతా అశోక్‌నగర్, దాని పరిసర ప్రాంతాల్లోని హాస్టళ్లలోనే బస చేస్తుంటారు. అయితే జీవో నం. 29ను రద్దు చేశాకే.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలంటూ.. కొన్ని రోజులుగా అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

వీరి వినతిని పట్టించుకోని రేవంత్ సర్కార్ ఈనెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించేందుకు సిద్ధమవ్వడమే కాకుండా హాల్ టికెట్లను సైతం జారీ చేసింది. దీంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతున్నారు. ఐదు రోజులుగా అశోక్‌నగర్ కేంద్రంగా సాగుతున్న అభ్యర్థుల ఆందోళనలు శనివారం సచివాలయానికి చేరుకున్నాయి. పోలీసు బలగాలతో నిలువరించే ప్రయత్నాలను నిరుద్యోగులు పటాపంచలు చేస్తూ సచివాలయానికి దూసుకుపోయారు. అశోక్‌నగర్ టు సెక్రటేరియట్ వరకు చేరుకున్నారు. దీంతో సచివాలయం చుట్టూ పోలీసు బలగాలతో ప్రభుత్వం అష్ట దిగ్బంధనం చేసింది. వందలాది మంది సెక్రటేరియట్ వరకు వచ్చిన ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేశారు.

పోలీసుల దమనకాండ దేవాలయంపై దాడిని నిరసిస్తూ..

సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ హిందూ ధార్మిక సంఘాలు ఇచ్చిన సికింద్రాబాద్ బంద్ పిలుపు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నిరసనకారుల ఆందోళనలు, రాళ్ల దాడికి ప్రతీగా పోలీసులు జరిపిన లాఠీ చార్జిలో పలువురు పోలీసులకు, నిరసనకారులకు గాయాలయ్యాయి. సికింద్రాబాద్ మహంకాళీ ఆలయం నుంచి ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ర్యాలీ మోండా మార్కెట్, అల్ఫా హోటల్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయానికి మధ్యాహ్నం చేరుకుంది.పెద్ద ఎత్తున నిరసనకారులు ఆలయ ముందు కూర్చోని ఆందోళన చేశారు. పోలీసులకు నిరసన కారులకు తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో పలువురు పోలీసుల పై రాళ్లు, చెప్పులను విసిరారు. పరిస్థితి చేజారిపోతుందని భావించిన పోలీసులు లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. పోలీసులు నిరసన కారులను అడ్డుకునే ప్రయత్నంలో పలువురు పోలీసులకు, నిరసన కారులకు గాయాలయ్యాయి. నగరంలో నెలకొన్న పరిస్థితులను గమనిస్తే శాంతిభద్రతలు గాడితప్పుతున్నాయా అనే అనుమానం కలుగుతున్నది. పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నది.

# అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. 'రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం... భూసేకరణ లో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామని... మీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని.. రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ' మీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. మీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు మీరు రోడ్డుపై భోజనం చేశారు. దైవ నిర్ణయం...ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు 'మన సంకల్పం చాలా గొప్పది...హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుంది అని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది.... అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మనమే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీ రావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే. బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

## మహబూబాబాద్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్/కొత్తగూడ,అక్టోబర్ 19(డైలీ రిపోర్ట్): మహబూబాబాద్,నర్సింహులపేట, మరిపెడ తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను పరిశీలించి రైతులకు మహబూబాబాద్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న పలు సూచనలు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో మామిడి సాగును 13,006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో వున్నాయని, మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై,ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు. జూలై-ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలని, పచ్చి రొట్ట ఎరువులు కూడా వేసి పూత సమయంలో కలియదున్నాలని మామిడి తోటలు త్వరలో మొగ్గ దశకు చేరుకొని పూతకు వచ్చే అవకాశం ఉంది కనుక లీటర్ నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని,మామిడి తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి తోటను నష్టం చేస్తున్నాయని, నివారణకు లీటర్ నీటికీ రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరీఫాస్, ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండంతో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.చెట్టు చుట్టూ నేల మీద కూడా పిచికారి చేయాలని, పిచికారి చేసే ముందు కర్ర సహాయంతో గూళ్ళు అన్ని తీసివేసి పిచికారి చేయాలన్నారు.లేనిచో ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని అన్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్ధతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చి రొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తు మడుల పద్ధతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులను కోరారు.

# కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్న బిసివై పార్టీ నాయకులు



**పిఠాపురం, అక్టోబర్ 19 (డైలీ రిపోర్ట్):** భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడే రామచంద్ర యాదవ్ తిరుమల పరిరక్షణ లడ్డు ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి పై జరిగిన ప్రచారాలు తెర దించుతూ తన వంతుగా ఉచితంగా 1000 గోవులు ప్రకటించారు. లక్ష గోవులును ఉచితంగా సమకూర్చే భాద్యత తీసుకుంటానని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ విధమైన వనరులు ఉన్న టిటిడి దిశగా ఆలోచించకపోవడం శోచనీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి భక్తుల మనోభవాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యకు శాస్వత పరిస్కారం చేసే విధంగా భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడే రామచంద్ర యాదవ్ చూపిన చొరవ అభినందనీయమని, కానీ ఈ రాష్ట్ర కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున వైఖరిని తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. తక్షణమే రామచంద్ర యాదవ్ చూచించిన సూచనలను పరిగణనలోకి తీసుకుని తీసుకుని టిటిడికి నెయ్యి కోసం శాశ్వత పరిస్కారం చేస్తారని, ఈ కూటమి ప్రభుత్వాన్ని అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుకుంటున్నామని పిఠాపురం నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ ఇన్చార్జి శీరం శ్రీను పత్రికా ప్రకటనలో తెలిపారు.



## ఎరువుదుఖానాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

**మహబూబాబాద్/కొత్తగూడ,అక్టోబర్ 19(డైలీ రిపోర్ట్):** మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండలంలో ఎరువుదుఖానాలను మహబూబాబాద్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ నిర్మల తనిఖీ చేశారు.కొత్తగూడ మండల కేంద్రంలోని ఓడిసీఎంఎస్, వెంకటేశ్వర,మల్లికార్జున,కోనాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర,పోగుల్లపల్లీ గ్రామంలోని పిఏసిఎస్ లను తనిఖి చేసి భౌతిక నిల్వలని, మిషన్ స్టాక్ రిపోర్టని, స్టాక్ రిజిస్టర్స్ ని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఓటాయి గ్రామంలో వరి సాగుపంటలను పరిశీలించి వరి కోతల అనంతరం జాగ్రత్తలు, వారి కొనుగొలు కేంద్రాలకు దావ్యాని తీసుకోచెప్పుడు పాటించవలసిన నియమాలను రైతులకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, ఎఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ మహేందర్ నాయక్



**మహబూబాబాద్/కొత్తగూడ, అక్టోబర్ 19(డైలీ రిపోర్ట్):** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుగులోత్ మహేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ శనివారం ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని ఏళ్లుగా ట్రైబల్ జర్నలిస్టుల హక్కుల కోసం పనిచేస్తూ ప్రతి పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నందుకు ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని మహేందర్ నాయక్ పేర్కొన్నారు. తను వర్కింగ్ ప్రెసిడెంట్ గా కావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భానోత్ వెంకన్న నాయక్, బానోత్ భగవాన్ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ బీముడు నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**సిద్దిపేట అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ వాసి దేవలపల్లి శివన్నగారి మల్లయ్య, వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న పి ఎస్ సి ఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో కులం పెద్దమనిషి పెర్మన్ యాదగిరి ఉపాధ్యక్షుడు నర్సింగరావు సిద్దయ్య హరిబాబు శంకరయ్య బాలరాజు బిక్షపతి దేవరపల్లి ఐలయ్య రమేష్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అర్ధవంతమైన ఆరోపణలు మానుకోవాలి- చనుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురువయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి






అనంతగిరి,అక్టోబర్19,(డైలీ రిపోర్ట్):మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీపై అర్ధవంతమైన ఆరోపణలు మానుకోవాలని చనుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురువయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా అన్నారు.శనివారం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు దాడి చేరనే ఆరోపణలను వారు ఖండించారు.గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరిపై దాడి చేయలేదని దాడులు చేసే ఆచారం,అక్రమ కేసులు బనాయించే సాంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.దాడి జరిగిందని తెలుపుతున్న వ్యక్తి నేర చరిత్ర కూడా తెలుసుకొని ఆరోపణలు చేస్తే బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే కు సూచించారు.అనారోగ్య సమస్యతో ఆపరేషన్ జరిగిన వ్యక్తి పట్ల సానుభూతి తెలియపరచడం మానేసి కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్మడం సిగ్గుచేటు.మాజీ శాసనసభ్యుడు అయ్యుండి వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు.వాస్తవాలు తెలుసుకోకుండా గతం నుండి ఆరోగ్య సమస్యతో ఆపరేషన్ జరిగిన వ్యక్తి పై దాడి జరిగిందని మల్లయ్య యాదవ్ మతిభ్రమించి మాట్లాడడం విచారకరం అన్నారు.

## బ్రహ్మజ్ఞానంతో సహస్రారం.. భక్తిప్రపత్తితో ఏడుకొండల దివ్యధామం

### శ్రీవారి 55వ జపయజ్ఞపారాయణ నిర్వహించిన గణపతిపీఠం



**కాకినాడ, అక్టోబర్ 19 (డైలీ రిపోర్ట్) :** మహర్షులు బ్రహ్మజ్ఞానంతో మూలాధారచక్రం నుండి స్వాధిష్టానం, మణిపూరకం, అనాహతం, విశుద్ధచక్రం, ఆజ్ఞాచక్రం, సహస్రారం చేరినట్టుగా భక్తి ప్రపత్తులతో వృషభాద్రి, వృషాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, శేషాద్రి, వేంకటాద్రి, నారాయణాద్రి కొండలు ఎక్కడం ద్వారా ఆనంద నిలయంలో కలియుగ ఆదిస్వయంభు శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యదర్శనం పొందగలుగుతామని గణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. స్థానిక సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలో స్వయంభువుగా వేంచేసియున్న భోగి గణపతి పీఠంలో శనివారం ఉదయం సుప్రభాత వేళలో శ్రీవారి 55వ జపయజ్ఞ పారాయణ జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత వెంకన్నతో బాటుగా ఏడుకొండల కలశాలు ప్రతిష్టించి సహస్రనామాలతో తోమాలసేవ నిర్వహించారు. శ్రీవారిపాదాల వద్ద ఆవు నెయ్యితో తిరునామాకారంలో జ్యోతులు వెలిగించారు. సామూహికంగా గోవిందనామ సంకీర్తన చేసారు. ఈనెల 20 ఆదివారం నాడు వక్రతుండ సంకష్టహర చతుర్ధి మాసోత్సవం వచ్చే నెల కార్తీకమాసం మొదటి సోమవారం నాడు వాకలపూడి సముద్ర తీరంలో పీఠం సంప్రదాయంగా నిర్వహించే సముద్రహారతి రెండవ సోమవారంలో కార్తీక దామోదరునికి వనహారతి కార్యక్రమాలు జరుగుతాయని పీఠం తెలియజేసింది.

## హరీష్ రావు గో బ్యాక్



**నంగునురు ,అక్టోబర్ 18( డైలీ రిపోర్ట్ ):** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెట గ్రామం లో ని అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద రైతులకు నేడు జరిగే ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు సందర్భంగా నర్మెట గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది హరీష్ రావు గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఫ్ల కార్డులతో రోడ్డు పై అడ్డుకునే ప్రయత్నం చేయడం జరుగుతుంది. టిఆర్ఎస్ నాయకులు, రైతులు నర్మెట గ్రామ రైతులు రైతుల కోసం చేసే మంచి పోగ్రాంను అడ్డుకోవడం సమంజసం కాదని ఈ సందర్భంగా నర్మెట గ్రామ రైతులు పోలీసులతో వాగ్విధానికి దిగారు దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినదించారు

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు- కోదాడ ఆర్డివో సూర్యనారాయణ





**అనంతగిరి,అక్టోబర్19,(డైలీ రిపోర్ట్):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు.శనివారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం 2 ను వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిబంధనల మేరకు రైతులు తేమ లేకుండా ఐకెపి సెంటర్ కు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు,ఏపీఎం లక్ష్మి,సీసీ లక్ష్మీ, వివో ఒబి,రైతులు కమిటీ సభ్యులు,ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సూర్య నమస్కారాలు చేస్తే ఎన్ని లాభాలున్నాయో తెలుసా..?

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : కార్పొరేట్ కెరీర్ అన్నది ఇప్పుడు ప్రతి ఒక్కరి లక్ష్యం. ప్రతి ఒక్కరి కల. కల నిజమైన రోజున, లక్ష్యం చేరుకున్న రోజున పట్టలేనంత సంతోషంగా ఉంటుంది కానీ కార్పొరేట్ కెరీర్ స్ట్రెస్ ఫుల్ గా కూడా ఉంటుంది. ఈ స్ట్రెస్ కి తోడు రోజుకి ఒక 40 నిమిషాలైనా ఎక్సర్సైజ్ చేయాలి అని వింటుంటే అంత టైం ఎక్కడి నుండి తేవాలో అర్థం కాదు మీరు ఇదే పరిస్థితిలో ఉంటే మీకోసం ఒక చక్కని పరిష్కారం ఉంది ఆ పరిష్కారం సూర్య నమస్కారాలు. ఈ సూర్య నమస్కారాలు చేయడానికి మీకురోజుకి 10 నిమిషాల కంటే ఎక్కువ పట్టదు, కానీ అందువల్ల వచ్చే బెనిఫిట్స్ మాత్రం ఎన్నెన్నో సూర్య నమస్కారాలలో ఏడు అసనాలు ఉన్నాయి. వీటిని ఒక సైకిల్లో చేస్తే 12 ఆసనాలు అవుతాయి సూర్య నమస్కారాలు చేయడానికి సరియైన సమయం తెల్లవారుజామున, ఉదయిస్తున్న సూర్యున్ని చూస్తూ చేయడం ఒకవేళ కుదరలేదనుకోండి. వర్రి ఏం లేదు. సాయంత్రం చేయండి అయితే సూర్య నమస్కారాలు చేసేటప్పుడు పొట్ట ఖాళీగా ఉండలని గుర్తుపెట్టుకోండి.ఎలాంటి పనిలో ఉన్న, ఇంత హడావిడిలో ఉన్న పొద్దున ఒక్క 10 నిమిషాలు కేటాయించుకోవటం ద్వారా ఒక షెడ్యూల్ ఏర్పడుతుంది ఆ షెడ్యూల్ లైఫ్ కి ఒక స్టెబిలిటిని ఇస్తుంది. రెండవది సూర్య నమస్కారాలని ఫుల్ బాడీ వర్క్ అవుట్ గా పేర్కొనవచ్చు ఒక 30 నిమిషాల వర్కౌట్ తర్వాత ఎన్ని క్యాలరీస్ తగ్గుతాయని మీరు అనుకుంటున్నారు.? అరగంట వెయిట్ లిఫ్టింగ్ వల్ల 199 క్యాలరీస్, టెన్నిస్ వల్ల 232 క్యాలరీస్, ఫుట్ బాల్ వల్ల 298 క్యాలరీస్, క్లైంబింగ్ వల్ల 364 క్యాలరీస్, రన్నింగ్ వల్ల 414 క్యాలరీస్ అయితే సూర్య నమస్కారాల వల్ల 417 క్యాలరీస్ తగ్గుతాయి. అంటే 10 నిమిషాల సూరి నమస్కారాల వల్ల 139 క్యాలరీస్ తగ్గుతాయి.బ్లడ్ షుగర్ లెవెల్స్ ని తగ్గిస్తాయి. మోటబలిజంనీ ఇంప్రూవ్ చేస్తాయి. పిరియడ్ ప్రాబ్లంస్ నుండి రిలీఫ్ ని ఇస్తాయి. జెడ్ సర్కులేషన్ ని ఇంప్రూవ్ చేస్తాయి. మజీద్ స్ట్రైత్ పెరుగుతుంది. వెన్నెముక్క బలంగా తయారవుతుంది. శరీరానికి బలాన్ని చేకూరుస్తాయి. చక్కని నిద్ర పట్టేలా చేస్తాయి. మంచి ఫ్యూచర్ మీ సొంతం అవుతుంది. ఇంటర్నల్ ఆర్గాన్స్ యొక్క పనితీరు బాగుంటుంది. మజిల్స్ టో నాట్ గా తయారవుతాయి. మెదడుకి మంచి రిలాక్సన్ నీ ఇస్తుంది. ఫ్లెక్సీ బిలిటిన్ పెంచుతుంది. ఎక్కువ కొవ్వు కలిగిస్తుంది. కనీసంట్రెషన్ ఫోకస్ పెరుగుతాయి. జ్ఞాపక శక్తి పెరుగుతుంది ఒత్తిడి తగ్గుతుంది. యాం గ్రాజిటీ నుండి రిలీఫ్ లభిస్తుంది. స్కిన్ హెల్దిగా కలకలాడుతూ ఉంటుంది. విటమిన్-డి లెవెల్స్ ని పెంచుతుంది. హార్మోన్ల ఇమ్ బ్యాలెన్స్ నీ సరిచేస్తుంది.




## టీడీపితోనే గ్రామాలభివృద్ధి..

### ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్..

**గిద్దలూరు,డైలీ రిపోర్ట్,అక్టోబర్19:** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని గిద్దలూరు మండల టీడీపీ నాయకులు,ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ అన్నారు. గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ది ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా ఉయ్యాలవాడ పంచాయతీ లో అంతర్ గత సిసి.రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ సర్పంచ్ జంపరపు భాస్కర్, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ , టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ ,ఉయ్యాలవాడ ఎంపీటీసీ సురేష్ ,ఉయ్యాలవాడ గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు షైక్ మౌలాలి, నాయకులు , మునిస్వామిరెడ్డి ,బాలగురవయ్య ,టెక్నీకల్ అసిస్టెంట్ కొండారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లు తిరుమలయ్య , మనోహర్ ,సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు రాజగోపాలపేట పోలీసుల దాడి



**నంగునూర్, అక్టోబర్ 19 :(డైలీ రిపోర్ట్):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బద్దిపడగ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు వెళ్లి రైడ్ చేయగా ముగ్గురు వ్యక్తులు పారిపోయినారు, మిగతా 04 మంది అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 24,480/- వేల రూపాయలు, 06 మోటర్ సైకిల్లు, 04మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు రాజగోపాల్ పేట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలు

1 పంగ లక్ష్మారెడ్డి, గ్రామం సిద్ధన్నపేట
2 మహమ్మద్ ఖమ్రుద్దీన్, గ్రామం నంగునూరు
3 గడ్డమీద శ్రీనివాస్, గ్రామం ఇర్కోడ్
4 పాకాల చంద్రం,గ్రామం ముగ్ధంపూర్

పరారీలో ఉన్న వారి వివరాలు

5 పరకాల శ్రీనివాస్ రెడ్డి, రామం సిద్దన్నపేట
6 రవి, గ్రామం ముక్దుంపూర్
7 పరకాల భాస్కర్ రెడ్డి, గ్రామం సిద్ధన్నపేట

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.





## అలరించిన వారాంతపు సంస్కృతి కార్యక్రమాలు...

మాదాపూర్ డైలీ రిపోర్ట్ : మాదాపూర్ లో నీ శిల్పారామంలో చిన్మయి నృత్యాలయా శ్రీమతి శ్రీదేవి ముంగర శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మామవతు శ్రీ సరస్వతి, గిరిజ కళ్యాణం, అమృత వర్షిణి, వారాహి, వాసవి కన్యకా, గురు అష్టకం, అయిగినందిని మొదలైన అంశాలను అనూష, హరిణి, సాయి నిత్య, శ్రావ్య, అన్వి, దీప్త, జాన్వీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## వైభవంగా దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు మహోత్సవం




రాయికోడ్,అక్టోబర్19(డైలీ రిపోర్ట్):సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవంలో భాగంగా శనివారం హనుమంతుడికి అభిషేకం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో భజన చేసుకుంటూ, పురవిధులగుండా దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, అలాగే ఆలయ సన్నిధిలో అర్చకుల ద్వారా మంటప ప్రవేశం పుణ్యావాచనము,ఋత్విక వరణము,దేవతలకు మంటప ఆహ్వానము, సర్వతో భద్రమండలం,వాస్తు మండలం,నవగ్రహ మండలం,ఆహ్వానము, స్థాపణము,పూజనం,అగ్నిమంథనం,విగ్రహాలకు ధాన్యాధివాసం,నవగ్రహ హోమం,జలదివాసం, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాల వితరణ చేయడం జరిగింది.

## మాదిగలు పారిశ్రామిక రంగం లో అభివృద్ధి చెందాలి

### MICCI తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుంచు రాజ్ కుమార్





సంగారెడ్డి, ప్రతినిధి అక్టోబర్ 19 : మాదిగలు మాదిగ ఉపకులాలు పారిశ్రామిక రంగం లో అభివృద్ధి చెందాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని MICCI తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుంచు రాజ్ కుమార్ అన్నారు. శనివారం నాడు సంగారెడ్డి లో జరిగిన జిల్లా స్థాయి పారిశ్రామిక అవగాహన సదస్సు లో పాల్గొన్న సుంచు రాజ్ కుమార్ మాట్లాడుతూ మాదిగలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి అని, ఆర్థికంగా ఎంతో వెనకబడివున్నా మాదిగలు MICCI సంస్థను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ దళిత గిరిజనులు పరిశ్రమలు స్థాపించుటకు జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయం తీసుకోవాలి అని కోరారు. తెలంగాణ మాదిగ సమాజం వ్యాపారం చేయడానికి ఓపికగా నేర్చుకోవాలని సూచించారు. రాజస్థాన్ నుండి వచ్చి వ్యాపారం చేస్తున్నారు మరి తెలంగాణ యువత ఎందుకు ఇక్కడ వ్యాపారం చేయడంలో విఫలం చెందుతుందో పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఏ వ్యాపారం కూడా వెంటనే లాభాలు రావని దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని వ్యాపారం చెయ్యాలని సూచించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ రామ చారీ మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్స్ తీసుకొనుటకు తమను సంప్రదించాలి అని తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ MSME ఫ్యాకల్టీ కోటేశ్వర రావు మాట్లాడుతూ వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి సవివరంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో MICCI ప్రధాన కార్యదర్శి బక్క నరసింహ, కోశాధికారి ఉట్కూరి సత్యేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు అవునూరి సుధాకర్, పొట్ట మాధవి ఆర్గనైజేషన్ సెక్రటరీ కక్కెరావాడ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ భాస్కర్, గుమ్మడి సతీష్, అనిల్, ఒగ్గు నగేష్ మరియు సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు కాశపాగ ఇమ్మయ్య జిల్లా ఎస్సి ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ సభ్యులు,రాయకోటి నరసింహ, వివిధ రంగాలకు చెందిన మాదిగ పారిశ్రామికవేత్తలు మీనం నంపల్లి కిషన్ రావు పల్లె కిష్టయ్య, లక్ష్మన్న గారి వేణు, వినోద్ కుమార్, శంకరయ్య, సాయంమొల్ల నర్సింగరాజు, గందగల్ల ప్రసాద్, మరియు భారీ ఎత్తున మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువతి, యువకులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707